# ఓ వర్షం కురిసిన రాత్రి

మరింగంటి మురళీకృష్ణ

టున్నాము. మళ్ళీ ఆ మేడ వైపు చూశాము. కానీ తలుపులు అన్నీ వేసేసి వున్నాయి. ఆఫీసులో పని, సిటీ బస్సులో వత్తిడి వల్ల ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. మనస్సంతా విసుగ్గా వుంది. త్వర త్వరగా ఇంటికి చేరుకున్నాము కొంచెంగా టీ తీసుకోవడం ఆ పై మా యింట్లో అందరితో కలిసి టి.వి. చూడటం, కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేశం. రాత్రి పది గంటలు అయ్యింది అందరం నిద్రకు ఉపక్రమించాము. ఆరు బైయట వర్షం కురుస్తూనే వుంది. చాలా సేపు కళ్ళు మూసుకుని ఆలోచిస్తూనే వున్నాము. ముందు భవిష్యత్ ఏమిటి. జీవిత భాగస్వాములు ఎవరో, ఎక్కడ వున్నారో ఆస్తి వంతులు అవునా? కాదా? ఇలా ఆలోచనల పరంపరలో నిద్ర రావటం లేదు. మళ్ళీ నేను రోజూ చూసే ఆ మార్గ మధ్య సుందరి. ఆ భవనం ఆ ఆస్తి, ఆ యువరాణి, ఆ జీవితం కావాలని కోరుకుంటున్నాము. రేపు ఎలా అయినా సరే ఆ సుందరిని పరిచయం చేసుకోవాలి, స్నేహం పెంచుకోవాలి, కలిసి మెలిసి తిరగాలి. రేపు తప్పని సరిగా పరిచయం చేసుకుంటాము అని నిర్ణయం తీసుకుంటూ నిద్రలోకి జారుకున్నాము.

తెల్లవారింది. రోజూ లాగానే దిన చర్య. కాల కృత్యాలు పూర్తి అయినాయి. ఆఫీసుకు చేరుకున్నాము. "ఈరోజు ఈ ముఖ్యమైన ఫైల్స్ ఎంత టైమ్ అయినా సరే వ్రాసి ఇచ్చి వెళ్ళండి ఆఫీసర్‌గారి ఆజ్ఞ ప్రకారం పనిలో మునిగిపోయాము. ఆరోజు పని అంతా పూర్తి అయ్యేసరికి సాయంత్రం 6 గంటలు అయ్యింది.

ఆఫీసు నుంచి బైయట పడ్డానో లేదో పెద్ద తుఫాన్ వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. సిటీ బస్సు ఎక్కి మా వీధి వరకు చేరుకున్నానో లేదో జోరున పెద్ద వర్షం ప్రారంభం అయ్యింది. చాలా సేపు ఫ్యాన్సీ షాపులో అందరితో పాటు నేను కూడా నిలుచున్నాను. కొంచెంగా తగ్గినట్లు అనిపించింది వర్షం. ఇక నడకసాగించాము. వర్షం ఉధృతం తగ్గింది కానీ పెద్దగా చినుకులు మాత్రం పడుతూనే వున్నాయి. నా చేతిలో కొన్ని ఫైల్స్ వున్నాయి. ఇవి తడిసిపోతే ఆఫీసులో మాటపడవలసి వస్తుంది అని ఆలోచించాము.

అటు, ఇటు చూశాము. రోజూ నేను చూసే సుందరి ఇల్లు పైగా గేట్లు బార్లాగా తీసివున్నాయి. ఇక తప్పదు. ఈ పరిస్థితుల్లో ఆమె ఇంటిలోకి వెళ్ళితే ఏం అవుతుంది! కాస్తంత తల దాచుకోవటానికే కదా! ఏమో ఏం అనుకుంటారో, మళ్ళీ మనస్సు అభ్యంతరం చెప్పింది. ఒక నిర్ణయానికి వచ్చి ఆ మేడ సన్‌సైడ్ క్రింద నిలుచున్నాము. అలా కొంచెం సేపు గడిచింది. అంతే లోపల్నించి వాళ్ళ పని అమ్మాయి లావుంది. "మిమ్మల్ని లోపలికి వచ్చి కూర్చో మంటున్నారు అమ్మగారు" అని చెప్పి వెళ్ళిపోయింది.

లోపలికి వెళ్ళి సోఫాలో కూర్చున్నాము. దస్తీతో ఫైళ్ళ పై నీటి చుక్కలను అద్దుతున్నాము. ఇంతలో "ఇదిగోండి టీ తీసుకోండి" తల ఎత్తి చూసి ఓ క్షణం విస్తుపోయాము. రోజూ నేను చూసి ఆనందపడే ఆ యువతి... ఆ సుందరి, ఇది కలా! నిజమా! ఏది ఏమైనా సరే ముందు టీ తీసుకున్నాము. ఆమె కూడా టీ కప్పులో తెచ్చుకుని ఎదురుగా కూర్చుంది.

"మిమ్మల్ని రోజూ చూస్తుంటానండి. మీరు ఏదైనా జాబ్ చేస్తున్నారా!" నిండు మనస్సుతో గాంభీర్యం వుట్టిపడుతున్నట్లుగా అడిగింది.

"అవునండి నేను ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాను. ఈ వీధి చివరలోనే మా యిల్లువుంది" ఆమె కళ్ళవైపు చూసి చూడనట్లుగా బదులు చెప్పాను.

ఆమె లేచివెళ్ళి టి.వి ఆన్ చేసింది.

చాలా సేపు స్వంత వాళ్ళం లాగా పిచ్చాపాటి మాట్లాడుకున్నాం.

చూడండి మీరు ఏం అనుకోకుండా వుంటే, ఈరోజు మా యింట్లో ఎవరూ లేరు కాబట్టి మా యింట్లోనే పడుకోండి. నిన్నరాత్రి వేళ తలుపులపై కొడుతున్నట్లు శబ్దాలు వినిపించాయి లైట్లు వేయగానే శబ్దాలు మాయమైనాయి. దొంగలు తిరుగుతున్నారని అందరు అనుకుంటున్నారు. ఒక్కదాన్నిగా వుంటే నాకు ఏదో అనిపిస్తుంది అందులో వర్షం కాదా! ఈరోజు కరెంటు వుంటుందో, వుండదోనని, అయినా మీరు ఈ వర్షంలో చీకట్లో నడుచుకుంటూ మీ ఇంటికి వెళ్ళటం కష్టం కదా.

ఆమె మాటలకు ఆశ్చర్యపోయాము. ఎంత ధైర్యం పరిచయం అయినా ఈ కొంచెము సేపట్లోనే ఇంత చనువా! ఏమోలే అవసరం అట్లా వచ్చి వుండవచ్చులే. అయినా ఈమెకు పెళ్ళి అయ్యిందా! అని అనుమానంగా ఆమె మెడలో చూశాము. మంగళ సూత్రం కనిపించలేదు. కాలివేళ్ళకు మట్టెలు కనిపించలేదు. ఓ ప్రక్క ఎంతో ఆనందంగా వుంది. మంచు బిందువునై గరిక పై జారిపోతున్నట్లు, వర్షపు బొట్టునై మెట్ట తామర పువ్వులోకి కారిపోతున్నట్లు, వెన్నెల సొగస్సునై పున్న పువ్వులో దొర్లుతున్నట్లు ఏదోదో హాయి. తేరుకుని మళ్ళీ ఈలోకంలోకి వచ్చాము.

మరి మా ఇంట్లో కంగారు పడ్తారేమో, చెప్పివస్తాము అని లేచాము.

ఫర్వా లేదండి మీకు ఏం ప్రాబ్లమ్ లేదు. నేను మీ యింటికి కబురు పంపిస్తాను. నిశ్చింతగా ఆరాత్రి ఆమె దగ్గర గడపటానికి నిర్ణయం తీసుకున్నాము. ఆ తర్వాత వేడి నీళ్ళలో స్నానం పూర్తి అయ్యింది. ఇద్దరం కలిసి భోజనం చేశాము కాసేపు మళ్ళీ టి.వి. చూశాము. ఆమె బెడ్‌రూంలో ప్రక్క వేసుకుంది. పని పిల్ల చేత ఆమె బెడ్‌కు ఎదురుగా నా మంచం ఏర్పాటు చేసింది. లైట్లు ఆర్పేసి తను వెళ్ళి బెడ్ మీద పడుకుంది.

ఆమె ముగ్ధమనోహర రూపం నా కళ్ళలో కదలాడింది. తెల్లని ఇస్త్రీ మడతల చీర కట్టుకొని, సిగలో సన్నజాజి పూవులు తురుముకుని అప్పుడే విచ్చుకుని, తన సౌకుమార్యాన్ని ప్రదర్శిస్తూ సుకుమారంగా సువాసన్ని వెదజల్లే మల్లెమొగ్గలా వుంది ఆమె అందం. ఇద్దరం ఒకే వయస్సులో వున్నవాళ్ళం. ఆమెకు నిద్ర పట్టటం లేదు. కళ్ళు మూసుకుంటే అన్నీ వూహాలు ఆలోచనలు అందుకే ఆమె వైపే చూస్తున్నాము. నేను ఎప్పుడు నిద్రలోకి జారుకున్నానో నాకే తెలియదు. తెల్లవారుతుంటే మేల్కొన్నాము. ఇక నేను వెళ్ళొస్తానండి అని చెప్పాము.

"టీ" తీసుకుని వెళ్ళుదురుగాని వుండండి.

ఆరోజు శుక్రవారంకదా నాకంటే ముందే ఎప్పుడు మేల్కొన్నారోగానే తలంటుపోసుకుని వుంది.

మెడలో మంగళ సూత్రం నల్లపూసలు కనిపిస్తున్నాయి. కాలి వేళ్ళకి మట్టెలు కూడా పెట్టుకుంది. అపర లక్ష్మీ దేవిలా వుంది. ఓహో నిన్న ఆమె భర్త.....

"చాలా థాంక్సండీ మా వారు క్యాంపు వెళ్ళడం వల్ల మిమ్మల్ని శ్రమ పెట్టాము ఏం అనుకోకండీ" అబ్బే అదేం లేదండీ వస్తాను అని సెలవు తీసుకుని ఇంటికి చేరుకున్నాము.

ఆరోజు ఆఫీసుకు సెలవు పెట్టాను. ఆ సాయంత్రం మా అమ్మతో నేను షాపింగ్ బయలుదేరాము. మార్గమధ్యలో కాబట్టి మళ్ళీ మా అమ్మ గారిని తీసుకెళ్ళి పరిచయం చేశాను. కొంచెం సేపు అనేక విషయాలు మాట్లాడుకున్నారు.

ఇక వెళ్ళొస్తాం అని లేచాము. నేను వీధి గుమ్మంలోకి నడిచాము. "వుండండి బొట్టు పెట్టించుకోండి" అని ఆమె బొట్టు తెచ్చి మా అమ్మగారికి పెట్టింది.

నిజం అండీ! నాకు రాత్రి ఎంతో భయం వేసింది అందుకే తోడుపడుకోమన్నాను. మీరు ఏమైనా అనుకున్నారా! అదీ కాక నాకు చెల్లెళ్ళు లేరు. మీ అమ్మాయి నాకు చెల్లెల్లాగా కనిపిస్తుంది అని చెబుతూ రామ్మా! నీకు కూడా బొట్టు పెడతాను! నీ పేరు ఏం చెప్పావు అని మళ్ళీ అడిగింది. నా పేరు శోభశ్రీ అని బదులు చెప్పి, మరి మీపేరు చెప్పండి సిస్టర్ అని అడిగాను.

నా పేరు "రమ్య"

అలా మా పరిచయంకు కారణం వర్షం కురిసిన రాత్రి అదీ నేటికీ ఆశ్చర్యంగా నిలిచిపోయిన ఓ జ్ఞాపకం.

*